ఇంటర్ ఫలితాల్లో .. సత్తాచాటారు

● మెరుగైన మార్కులతో మెరిసిన విద్యార్థులు

టెక్కలి: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఫలితాల్లో 51 శాతం, రెండవ సంవత్సరం ఫలితాల్లో 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ నుంచి జుత్తు నవ్య (450), బైపీసీ కరణం తేజేశ్వని (420), జమ్ము యమున (ఎంపీహెచ్‌డబ్ల్యూ 489), జి.అరుణ (సీఈసీ 431), జమున దొలై (హెచ్ఈసీ 429) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో దాలింబో నాయకో(ఎంపీసీ 956), పడాల హేమమాలిని (బైపీసీ 947), సవర రాజ్‌కుమార్ (ఈఈటీ 958), కిల్లాన మేరీ (సీఈసీ 907), ప్రదీప్ సవర (931) మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.కిరణ్మయితో పాటు లెక్చరర్లు అభినందించారు. అలాగే ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ప్లస్‌టు జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎస్.శ్రీజ (ఎంపీసీ 460) డి.వర్ష (ఎంపీసీ 452), ఎం.శిరీష (388) కె.తేజేశ్వరి (బైపీసీ 375) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వి.స్ఫూర్తి (ఎంపీసీ 960), జి.యోగేశ్వరి (ఎంపీసీ 914), ఎం.రిషిత (బైపీసీ 928), పి.త్రివేణి (884) మార్కులు పొందారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శోభారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



వి.స్ఫూర్తి (960, ఎంపీసీ)



దాలింబో నాయకో (956, ఎంపీసీ)

కోటబొమ్మాళిలో..

కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థి జోగి నరేష్ (ఎంపీసీ 458), పైల వనిత (బైపీసీ 428) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మోడి తులసీ (బైపీసీ 961), వాసవి బాలమ్మ (ఎంపీసీ 925), నూక గ్రీష్మ (హెచ్ఈసీ 861), వాసవి లిఖిత (సీఈసీ 845) పొందారు. కేజీబీవీ నుంచి మొదటి సంవత్సరం ఫలితాల్లో గెడ్డవలస దీపిక (బైపీసీ 425) జె.కోమలత (బైపీసీ 942) చొప్పున మార్కులు సాధించారు.

గోవిందపురం కళాశాలలో 60 శాతం ఉత్తీర్ణత



కోనారి అంజు (బైపీసీ 950)



ఎస్. హారిక (సీఈసీ 909)



గుంటు జాస్మిన్ (ఎంపీసీ 443)



వి.తులసి (బైపీసీ 424)



వి.అర్చన (సీఈసీ 430)



కె.పూజ (హెచ్ఈసీ 413)

వజ్రపుకొత్తూరు: పూండి- గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ పి.రమేష్‌పట్నాయక్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో కోనారి అంజు వెయ్యికు 950, టింక సంధ్య 909, ఎంపీసీలో కుసుమ 819, సీఈసీలో ఎస్.హారిక 909 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గుంటు ఆస్మిన్ 443, చాందిని 404, బైపీసీలో వంక తులసి 424, కిక్కిర కీర్తన 411, భార్గవి 404 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం సీఈసీలో బి.అర్చన 430/500, హెచ్ఈసీలో కె.పూజ 413, ద్వితీయ సంవత్సరం హెచ్ఈసీలో పి.లిఖిత 738 మార్కులు సాధించారన్నారు.

క్లుప్తంగా

అంబేడ్కర్ జయంతిని విజయవంతం చేయాలి

టెక్కలి: టెక్కలి అంబేడ్కర్ జంక్షన్ వద్ద ఈ నెల 14న నిర్వహిస్తున్న అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.ధనుంజయరావు, బి.గోపాలరావు కోరారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం కానున్న కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో తప్పనిసరిగా అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించాలని దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు బోకర నారాయణరావు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విధిగా జయంతి కార్యక్రమాలు నిర్వహించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

వాటర్ షెడ్ పనులు గుర్తించాలి



అవగాహన కల్పిస్తున్న డ్వామా పీడీ సుధాకర్

టెక్కలి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో వాటర్‌షెడ్ నిర్మాణాల కోసం అవసరమైన పనులను గుర్తించాలని డ్వామా పీడీ బి.సుధాకర్ కోరారు. శనివారం టెక్కలి మండలం ముఖలింగాపురం పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో సామాజిక ముఖచిత్రాన్ని పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న బుధవారం లోగా పనులు గుర్తించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. సర్పంచ్ పి.రాకేష్, ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి, ఏపీవో బి.ప్రసాద్, ఎన్ఆర్ఈజీఎస్, వంశధార, భూగర్భ జలవనరులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సాయి డెంటల్ కళాశాల వైద్యులు ప్రత్యూష, జయంతి తదితరులు సుమారు 900 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేశారని డైరెక్టర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.వి.రమణ, ఎన్ఎస్ఎస్ పీవో ఎస్.వి.మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

రెండు అండర్ పాసేజ్‌లు మంజూరు

ఇచ్ఛాపురం టౌన్: ఇచ్ఛాపురం పట్టణ పరిధిలో రెండు అండర్ పాసేజీల నిర్మాణానికి రైల్వేశాఖ ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేసిందని రైల్వే యూజర్ కమిటీ అధ్యక్షుడు కట్టా సూర్య ప్రకాశరావు శనివారం తెలిపారు. ఒకటి పాతాళసిద్ధేశ్వర ఆలయానికి వెళ్లే మార్గంలోని జగన్న కాలనీ వద్ద, మరొకటి రత్తకన్నకు వెళ్లే మార్గంలో నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈవంతెనలనిర్మానానికి రైల్వేశాఖ నిధులు కేటాయిస్తుందని చెప్పారు.

మెరిసిన సోంపేట విద్యార్థులు



డి.ధనలక్ష్మి, (963 బైపీసీ, కేజీబీవీ రాజాం)

సోంపేట: సోంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఎంపీసీలో బొడ్డు పూజ 960, బైపీసీలో బూరగాపు మౌనిక 908, సీఈసీలో కొండ రేష్మ 652 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మైలపల్లి జ్యోతి 443, బైపీసీలో జి.సంధ్య 410, సీఈసీలో పోతన పల్లి పల్లవి 437 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 63, ద్వితీయ సంవత్సరంలో 78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పొందర అనూష పాత్రో ఎంపీసీలో 925, బైపీసీలో అరుణ గౌడో, జ్యోతి గౌడోలు 886, సీఈసీలో బలిశెట్టి పావని 644, హెచ్ఈసీలో పుణ్యవతి డొలాయి 866, రుద్రప్రతాప్ సీఎస్ఎ ఒకేషనల్‌లో 910, ప్రథమ సంవత్సరంలో సోనాలి సాహు సీఎస్ఈ ఒకేషనల్ లో 488, కె.ప్రవీణ్ ఎంపీసీలో 452 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 40 శాతం, ద్వితీయ సంత్సరంలో 61 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు తెలిపారు. రాజాం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శతశాతం ఫలితాలు నమోదయ్యాయి. డి.ధనలక్ష్మి బైపీసీ విభాగంలో 969 మార్కులు సాధించిచి జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో అ. త్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కాంతమ్మ తెలిపారు. బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సం విద్యార్థిని కొండ మీనాక్షి ఎంపీసీలో 956, సీఈసీలో తెప్పల జ్యోతి 929, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో విష్ణుప్రసాద్ ఖడంగా 453, గిజ్జి అనూష సీఈసీలో 452 మార్కులు సాధించారు. సంస్కారభారతి కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీలో బి.రాహుల్ 976, భువన కృతి బైపీసీలో 973, ప్రథమ సంవత్సరంలో ఎం.ప్రవీణ్ ఎంపీసీలో 464, బి.కగేశ్వరి బైపీసీలో 434, జి.సంతోష్ సీఈసీలో 436 మార్కులు సాధించారు.

నౌపడలో 69 శాతం ఉత్తీర్ణత



పరపటి తేజేశ్వరి, (ఎంపీసీ 970)



బెండి జోత్స్న (ఎంపీసీ 962)

సంతబొమ్మాళి: నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 69.92 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం 123 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 86 మంది ఉత్తీర్ణత సాధించారు. పరపతి తేజేశ్వరి ఎంపీసీ గ్రూపులో 970, ఎం.గీతచరణ్ 958 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 121 మంది పరక్షకు హాజరవ్వగా 105 మంది ఉత్తీర్ణత సాధించడం ద్వారా 85.95 శాతం నమోదైంది. ఎంపీసీలో ఎస్.కుసుమాంజలి 450 మార్కులు సాధించింది.

కేజీబీవీలో శతశాతం..

స్థానిక కేజీబీవీలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో శతశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎంపీసీలో బెండి జోత్స్న 962 మార్కులు సాచింధించి. ప్రథమ సంవత్సరం ఫలిలతాల్లో 92.5 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎంపీసీలో ఎం.స్రవంతి 461 మార్కులు సాధించారు.

బాలికలదే హవా..



సీహెచ్ శ్రీజ (955 ఎంపీసీ)



బుద్ధ మేఘన (954 బైపీసీ)

నందిగాం: ఇంటర్మీడియేట్ ఫలితాల్లో నందిగాం మండలంలో బాలకల హవా కొనసాగింది. స్థానిక కేజీబీవీలో ద్వితీయ సంవత్సరంలో 30 మంది 30 మంది, ప్రథమ సంవత్సరంలో 34 మందికి 33 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సీహెచ్ శ్రీజ 955, ప్రథమ సంవత్సరంలో శోభారాణి 442 మార్కులు సాధించింది. స్థానిక గురుకులం ద్వితీయ సంవత్సరం సీఈసీలో 25 మందికి 25 మంది పాసవ్వగా.. మొదటి ఏడాదిలో 19 మందికి 18 మంది పాస్ అయ్యారు. ద్వితీయ సంవత్సరంలో పి.భవాని 874 మార్కులు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో 18 మందికి 13 మంది, బైపీసీలో 25 మందికి 25 మంది, హెచ్ఈసీలో 18 మందికి 17 మంది పాసవ్వగా.. మొదటి ఏడాది 55 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బైపీసీ విద్యార్థిని బుద్ధ మేఘన 954 మార్కులు సాధించి సత్తా చాటింది.

ఇచ్ఛాపురం బాలికల కళాశాలలో..



పాక బిందురెడ్డి (979 బైపీసీ)



కన్నా బెహర (966 ఎంపీసీ)

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన పాక బిందురెడ్డి బైపీసీలో 979), ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలకు చెందిన కన్నా బెహర ఎంపీసీలో 966, , పురుషోత్తపురంలోని ఏపీ ఆదర్శ పాఠశాలకు చెందిన బడే లలిత బైపీసీలో 914 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరంలో బాలికల జూనియర్ కళాశాలకు చెందిన మాడ వర్షిత ఎంపీసీ 454, బాలురు జూనియర్ కళాశాలకు చెందిన రోకళ్ల రాజు ఎంపీసీలో 443, ఆదర్శ పాఠశాలకు చెందిన బడే లలిత బైపీసీలో 414లు సాధించారు.

కవిటి కళాశాలలో 76 శాతం ఉత్తీర్ణత

కవిటి: కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 76.28% నమోదైంది. రాజపురం ఏపీ మోడల్ స్కూల్ సెకండ్ ఇయర్ ఫలితాలలో 75 శాతం, ప్రథం సంవత్సరంలో 60.71% ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వడ్డీన నీరజ 945, దినేష్ 907, మండల రోజా 902, బైపీసీలో ఉషారాణి సాహూ 921, బసంతి 913 మార్కులు సాధించారు.

మందసలో 92 శాతం..



బర్ష కూమారి రాన (978 బైపీసీ)

మందస: మందస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 92, ప్రథమ సంవత్సరంలో 84 శాతం ఉత్తీర్ణ నమోదైంది. ద్వితీయ సంవత్సరం బైపీసీలో బర్ష కుమారి రాన 978, ప్రాశాంతి కమారి బెహరా 964, శ్రీజా పాణిగ్రాహి 913, ఎంపీసీలో దివాకర్ సేతి 918, మొదటి సంవత్సరం ఎంపీసీలో మోనిక గౌడో 453, రాధ గౌడో 445, మీన గౌడో 445 మార్కులు సంధించారు.

పలాస జూనియర్ కళాశాలలో..



నెయ్యిల మౌనిక (966 బైపీసీ)



ఎం తపస్వి (సీఎస్ఈ 473)

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో నెయ్యిల మౌనిక 966, హెచ్ఈసీలో రేణుకా సబర్ 924, చెలియా హేమావతి 910, ఎంపీసీలో ఆర్.గౌరీ 893, సీఎస్ఈలో జి.సౌజన్య 899, ఏఅండ్‌టీలో బి.అఖిల 910, సీఈసీలో సవర నిఖిల 887, ప్రథమ ఏడాది ఎంపీసీలో గౌతమ్ బెహరా 450, సీఎస్ఈలో ఎం.తపస్వి 473, హెచ్ఈసీలో ఎస్.డేనియా ప్రీతి 462, సీఈసీలో సవర మీనాక్షి 449, ఏఅండ్‌టీలో ఎస్.కార్తీక్ 454 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహమూర్తి చెప్పారు.

కంచిలిలో..



అల్లు స్పందన (971 బైసీసీ)

కంచిలి: ఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 70 శాతం, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పెట్ల పుష్ప 964, బైపీసీలో అల్లు స్పందన 971, తలగాన పూజ 965, సీఈసీలో బడ్డెపు వరలక్ష్మి 920, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కర్తల మేనక 457, కప్ప అనూష 454, కిర్ర సంతోషి 432, దత్త లోలమ్మ 427, సీఈసీలో తలగాన మనీష 428 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 78 శాతం, ప్రథమ సంవత్సరంలో 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో స్వాతి మహారాణా ఎంపీసీలో 936, బి.నందిని బైపీసీలో 927, హెచ్ఈసీలో జె.మురళి 811, సీఈసీలో రౌతు జగదీష్ 808, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అంజలి బెహరా 456, బైపీసీలో కుషి ప్రధాన్ 384, సీఈసీలో సుమన్ ప్రధాన్ 454 మార్కులు, హెచ్ఈసీలో అభిషేక్ పటేల్ 428 మార్కులు సాధించారు.

బ్రాహ్మణతర్లాలో.. బాలికల సత్తా



నౌగాపు మనీష (952 బైపీసీ)

పలాస: బ్రాహ్మణతర్లా హైస్కూల్ ప్లస్ (బాలికల జూనియర్ కళాశాల)లో 15 మంది పరీక్ష రాయగా 12 మంది, ద్వితీయ సంవతసర్రంలో 35 రాయగా 31 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో నౌగాపు మనీష 952 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానం సంపాదించుకుంది.

ఇంటర్ ఫలితాల్లో మెరిశారు



సైని ప్రీతి (బైపీసీ 979)



ఉప్పాడ కళ్యాణి (బైపీసీ 976)



కర్రి యామిని (974 బైపీసీ)



అట్టాడ అమృత (460 ఎంపీసీ)



తులే శ్రావణి (459 ఎంపీసీ)



వంక ప్రమీల (422 బైపీసీ)

వజ్రపుకొత్తూరు: ఇంటర్మీడియెట్ పరీక్షల ఫలితాల్లో పూండిలోని సాయివినీత్ విద్యా సంస్థల విద్యార్థులు ప్రభంజన సృష్టించారు. శనివారం విడుదలైన ఫలితాల్లో పలువురు ఉత్తమ మార్కులతో మెరవడంతో విద్యా సంస్థల అధినేతలు డాక్టర్ కె.లీల, డాక్టర్ సీహెచ్ కోదండరావు అభినందించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో సైని ప్రీతి 979/1000, ఉప్పాడ కళ్యాణి 976, కర్రి యామిని 974, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అట్టాడ అమృత 460/470, తులే శ్రావణి 459, అమరలత 453, గండేటి శ్రావణి 451, బైపీసీలో వంక ప్రమీళ 422/440 మార్కులు సాధించారు. క్రమ శిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడమే తమ విద్యా సంస్థ లక్ష్యమని యాజమాన్య ప్రతినిధులు అన్నారు. ద్వితీయ సంవత్సరంలో 900 పైబడి మార్కులు సాధించిన వారు 13 మంది, ప్రథమ సంవత్సరంలో 400 పైబడి మార్కులు సాధించిన వారు 32 మంది ఉన్నారన్నారు. ప్రథమ సంవత్సరంలో 91.12 శాతం, ద్వితీయ సంవత్సరంలో 70.45 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు వెల్లడించారు.

ప్రతిభకు ప్రశంస



రోజాను అభినందిస్తున్న మురళీక్రిష్ణ చౌదిరి

కాశీబుగ్గ: ఇంటర్ ఫలితాల్లో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని అక్షరా కళాశాలలో చదువుతున్న యాదం రోజా ప్రతిభ కనబర్చింది. ఎంపీసీలో వెయ్యికు 984 మార్కులు సాధించింది. ఈమెను కళాశాల కరస్పాండెంట్ మురళీక్రిష్ణ చౌదిరి అభినందించారు.